TG/TEL/25/A3731

# నిజం

దృష్టి తెలుగు న్యూస్

WANTED
రిపోర్టర్లు కావలెను
నిజం దృష్టి తెలుగు న్యూస్
దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
సెల్: 9247842354

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-171 | పేజీలు:-4 | బుధవారం 03-06-2026

SIMULTANEOUSLY PRINTED AT ADILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

# రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడమే లక్ష్యం

- పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు
- ప్రభుత్వ పురోగతిని వివరించిన సీఎం రేవంత్ రెడ్డి
- అన్ని ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తున్నారని హర్షం
- 4.5 లక్షల ఇళ్లు నిర్మించాలన్నదే లక్ష్యమని వెల్లడి
- 30 నెలల్లో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చామన్న సీఎం



ప్రపంచానికే తెలంగాణను గేట్‌వేగా నిలబెట్టాలన్నది తన కల అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దానికి తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంటే మార్గమని తెలిపారు. 2034 నాటికి 1 ట్రిలియన్

2లో

## పవన్ కల్యాణ్ తెలంగాణలో తిరగొద్దని మేం చెప్పడం లేదు



- పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని మంత్రి డిమాండ్
- రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించిన పవన్ సభ పెట్టడంపై ఆగ్రహం
- ఆవిర్భావ దినోత్సవాన పవన్ సభకు అనుమతి నిరాకరించిన పోలీసులు

పవన్ ఒక పెయిడ్ ఆర్టిస్ట్ అంటూ పొన్నం తీవ్ర విమర్శలు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, ఆ తర్వాతే ఇక్కడ సభలు నిర్వహించుకోవాలని తెలంగాణ - మిగతా 2 లో

## ఆగస్టు 6 లోపు ట్యాంక్ బండ్‌పై ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి



- జయశంకర్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయకపోవడం విచారకరమన్న కవిత
- అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్
- డిమాండ్లను నెరవేర్చకపోతే భారీ ఉద్యమం చేస్తామని హెచ్చరిక

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి రోజైన ఆగస్టు 6వ తేదీ లోపు హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని తెలంగాణ - మిగతా 2 లో

## రుద్రమ్-2 క్షిపణిని విజయవంతంగా పరీక్షించిన రక్షణశాఖ

- అత్యంత కచ్చితత్వంతో లక్ష్య ఛేదన
- సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానం నుంచి రుద్రమ్-2 క్షిపణి ప్రయోగం
- అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాన్ని ఛేదించిన క్షిపణి



స్వదేశీ రక్షణ రంగంలో భారత్ మరో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ(డీఆర్?డీఓ), వైమానిక దళం - మిగతా 2 లో

## అంతా కాగితాలకే పరిమితం! పూరీ జగన్నాథ్?

- సంస్కృతికి మ్యూజియం ఎప్పుడు?
- పూరీలో ఇప్పటికీ జగన్నాథ సంస్కృతికి అంకితమైన మ్యూజియం లేకపోవడంపై ఆవేదన
- కోట్ల రూపాయలు ఖర్చు చేసినా ముందుకు సాగని జగన్నాథ బల్లభ్ మ్యూజియం ప్రాజెక్టు
- శంకుస్థాపన దశలోనే ఆగిపోయిన శ్రీక్షేత్ర సాంస్కృతిక మ్యూజియం



ప్రపంచ ప్రఖ్యాత శ్రీక్షేత్ర పూరీ- హిందువుల నాలుగు ధామాల్లో ఒకటిగా ప్రత్యేక గుర్తింపు పొందిన ఆధ్యాత్మిక క్షేత్రం. ప్రతి ఏటా దేశ విదేశాల నుంచి - మిగతా 2 లో

# సీఎం విజయ్‌తో చిదంబరం అత్యవసర భేటీ ఎందుకోసం?

- రాజ్యసభ సీటు కాంగ్రెస్‌కు ఇవ్వాలని కోరినట్లు సమాచారం
- షణ్ముగం రాజీనామాతో రాజ్యసభ సీటుకు ఉపఎన్నిక
- అసెంబ్లీలో టీవీకేకు 107 మంది ఎమ్మెల్యేల బలం
- కాంగ్రెస్ పార్టీకి ఐదుగురు ఎమ్మెల్యేలు

టీవీకే ఏకపక్షంగా గెలిచే అవకాశం



తమిళనాడు రాజకీయాల్లో రాజ్యసభ ఉపఎన్నిక వేడి మొదలైంది. సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ కేంద్ర మంత్రి పి.చిదంబరం మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి, టీవీకే అధినేత విజయ్‌తో

2లో

## మమత పార్టీకి భారీ షాక్

చీలిక దిశగా తృణమూల్ కాంగ్రెస్?



- పశ్చిమ బెంగాల్‌లో టీఎంసీకి చీలిక ముప్పు
- మహారాష్ట్ర శివసేన తరహా పరిణామాలు ఖాయమంటున్న నేతలు
- మమత సమావేశానికి డుమ్మా కొట్టిన ఎమ్మెల్యేలు, ఇద్దరిపై వేటు
- పార్టీ గుర్తు కోసం 50 మంది ఎమ్మెల్యేల మద్దతు కూడగడుతున్న అసమ్మతి వర్గం!

పశ్చిమబెంగాల్ రాజకీయాల్లో తీవ్ర కలకలం చెలరేగుతోంది. తృణమూల్ కాంగ్రెస్ - మిగతా 2 లో

## దేశంలోనే 32,000 టన్నుల పసిడి.. ఇళ్లలోని బంగారం రీసైకిల్ చేద్దాం



- ఇళ్లలో, ఆలయాల్లో ఉన్న బంగారాన్ని రీసైకిల్ చేయాలని ప్రధాని మోదీ పిలుపు
- బంగారం దిగుమతులు తగ్గించి విదేశీ మారక నిల్వలను కాపాడటమే లక్ష్యం
- ఒక శాతం బంగారం రీసైకిల్ చేసినా దిగుమతులు 30% తగ్గుతాయని నిపుణుల అంచనా
- దేశంలో 30,000 నుంచి 32,000 టన్నుల బంగారం నిల్వలు ఉన్నాయని అంచనా
- ప్రధాని పిలుపును స్వాగతించిన జ్యువెలరీ సంఘాలు, పరిశ్రమ వర్గాలు

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న అనిశ్చితుల నేపథ్యంలో దేశ విదేశీ మారక నిల్వలపై ఒత్తిడిని తగ్గించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ - మిగతా 2 లో

## తెలంగాణ ఏమైనా మీ అయ్య జాగీరా?

రావొద్దనడానికి మీరెవరు: పవన్ కల్యాణ్ ఫైర్



- తెలంగాణలో ఇకపై జనసేన పోటీ చేస్తుందని పవన్ ప్రకటన
- బెదిరింపులకు, హెచ్చరికలకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టీకరణ
- చెరువు కబ్జా ఆరోపణలపై సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్
- తాను తెలంగాణకు వ్యతిరేకం కాదని, విభజన తీరునే తప్పుపట్టానని వెల్లడి
- అధికారంపై ఆశ లేదు, సమాజంలో మార్పు మాత్రమే లక్ష్యమని ఉద్ఘాటన

తెలంగాణ గడ్డతో తనకు రాజకీయాలకు అతీతమైన అనుబంధం ఉందని, ఈ ప్రాంతంపై - మిగతా 2 లో

## రష్యా చేరుకున్న ఏపీ మంత్రి నారా లోకేష్




- పెట్టుబడుల కోసం రష్యా పర్యటనకు వెళ్లిన మంత్రి నారా లోకేష్
- మాస్కోలో ఘనస్వాగతం పలికిన ఎన్నారైలు, ఎంబసీ అధికారులు
- ఆరు రోజుల పాటు కొనసాగనున్న పర్యటన
- సెయింట్ పీటర్స్‌బర్గ్ అంతర్జాతీయ ఆర్థిక సదస్సులో పాల్గొననున్న లోకేష్
- పారిశ్రామికవేత్తలతో భేటీ అయి ఏపీకి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ఐటీ, మానవ వనరుల - మిగతా 2 లో

# ఈ ప్రచారంలో నేను కూడా పాల్గొంటాను

- వీలుంటే ఈ-సైకిళ్లు ఉపయోగిద్దాం: చంద్రబాబు
- ఓటర్ల జాబితా స్పెషల్ రివిజన్‌పై అప్రమత్తంగా ఉండాలని కేడర్‌కు సూచన
- ప్రభుత్వ పథకాలపై జూన్ 25 నుంచి 45 రోజుల పాటు ఇంటింటి ప్రచారానికి పిలుపు
- తాను కూడా సైకిల్‌పై ప్రచారంలో పాల్గొంటానని వెల్లడి
- వన్ టైమ్ ఎమ్మెల్యేలుగా మిగలొద్దు.. మళ్లీ మళ్లీ గెలవాలని హితవు



తెలుగుదేశం పార్టీ శ్రేణులు జూన్ 25 నుంచి ఆగస్టు 10 వరకు 45 రోజుల పాటు పెద్ద ఎత్తున ప్రజల్లోకి వెళ్లాలని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. "సైకిల్ పవర్ చూపుదాం... ప్రజలకు

2లో

TG/TEL/25/A3731

## రష్యా చేరుకున్న ఏపీ మంత్రి నారా లోకేష్

మొదటిపేజీ తరువాయి - మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ రష్యా పర్యటనకు వెళ్లారు. ఆరు రోజుల అధికారిక పర్యటనలో భాగంగా ఆయన మంగళవారం రష్యా రాజధాని మాస్కో చేరుకున్నారు. మాస్కో విమానాశ్రయంలో లోకేష్‌కు భారత రాయబార కార్యాలయ డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ నిఖిలేశ్ గిరి, స్థానిక ఆంధ్ర ప్రవాస భారతీయులు (ఎన్నారైలు) ఘన స్వాగతం పలికారు. ఆయన జూన్ 7 వరకు రష్యాలోనే పర్యటించనున్నారు. ఈ పర్యటనలో ప్రధానంగా ఆయన సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో జరిగే అంతర్జాతీయ ఆర్థిక వేదిక (ఎస్‌పీఐఈఎఫ్ 2026) సదస్సులో పాల్గొననున్నారు. ఇది రష్యాలో జరిగే కీలకమైన అంతర్జాతీయ వాణిజ్య, పెట్టుబడుల సదస్సు. ఈ వేదికపై లోకేష్ ప్రముఖ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులతో సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ, మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక రంగాల్లో ఉన్న అవకాశాలను వివరించనున్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విదేశీ పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకురావడమే లక్ష్యంగా చేపడుతున్న చర్యల్లో ఈ పర్యటన ఒక భాగమని తెలుస్తోంది. పర్యటనకు సంబంధించిన మరిన్ని వివరాలు సదస్సు జరుగుతున్న కొద్దీ వెల్లడయ్యే అవకాశం ఉంది.

## పవన్ కల్యాణ్ తెలంగాణలో తిరగొద్దని మేం చెప్పడం లేదు

మొదటిపేజీ తరువాయి - రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ తెలంగాణలో తిరగడాన్ని మేం ఆపడం లేదని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజే హైదరాబాద్‌లో సభ పెట్టాలనుకోవడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో 'నవ నిర్మాణ సంకల్ప సభ' నిర్వహించాలని పవన్ కల్యాణ్ మొదట భావించారు. అయితే, శాంతిభద్రతల దృష్ట్యా పోలీసులు భారీ సభకు అనుమతి నిరాకరించారు. దీంతో జనసేనాని జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ పరిణామాలపై హుస్నాబాద్‌లో సోమవారం మీడియాతో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్, పవన్ కల్యాణ్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "గతంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఇక్కడి ప్రజల ఆత్మగౌరవాన్ని పవన్ దెబ్బతీశారు. అలాంటి వ్యక్తి, తెలంగాణకు ఎంతో భావోద్వేగమైన ఆవిర్భావ దినోత్సవాన సభ ఎలా పెడతారు?" అని ప్రశ్నించారు. పవన్‌ను 'పెయిడ్ ఆర్టిస్ట్'గా అభివర్ణించిన పొన్నం, ఆయన పర్యటన వెనుక బీజేపీ వంటి ఇతర పార్టీల అజెండా ఏమైనా ఉందా అని అనుమానం వ్యక్తం చేశారు. నాలుగు నెలల క్రితం పవన్ తెలంగాణకు వచ్చినప్పుడు ప్రభుత్వం ఆయనకు ప్రోటోకాల్ ఇచ్చి స్వాగతించిందని గుర్తుచేశారు. ఆయన రాష్ట్రానికి రావడాన్ని ఎవరూ అడ్డుకోరని, కానీ తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వ్యవహరించవద్దని హెచ్చరించారు. దివంగత ప్రజా గాయకుడు గద్దర్‌కు సంబంధించిన వ్యాఖ్యలను కూడా ప్రస్తావిస్తూ పవన్ క్షమాపణ చెప్పాలని పొన్నం డిమాండ్ చేశారు. ఏపీ ప్రజలను తెలంగాణ స్వాగతిస్తుందని మంత్రి అన్నారు. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామని, తెలంగాణలో తిరగవచ్చని స్పష్టం చేశారు. తెలంగాణలో ఏపీ ప్రజలకు ఏం పని అని తాము అనడం లేదని వ్యాఖ్యానించారు. కానీ తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతినే చర్యలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. బీజేపీ లేదా బీఆర్ఎస్ నుంచి చిట్టీలు వస్తున్నాయా అని నిలదీశారు.

## ఆగస్టు 6 లోపు ట్యాంక్ బండ్‌పై ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

మొదటిపేజీ తరువాయి - రాష్ట్ర సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటై 12 ఏళ్లు పూర్తయినప్పటికీ, స్వరాష్ట్ర ఉద్యమానికి సిద్ధాంతపరమైన వెన్నెముకగా నిలిచిన జయశంకర్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ప్రభుత్వం ఇప్పటివరకు ఏర్పాటు చేయకపోవడం తీవ్ర విచారకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ ప్రభుత్వం ఆగస్టు 6 లోపు విగ్రహాన్ని ఏర్పాటు చేయడంలో విఫలమైతే, కనీసం తమ పార్టీకైనా అనుమతి ఇవ్వాలని, తామే స్వయంగా ఆ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆమె స్పష్టం చేశారు. అలాగే తెలంగాణ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూనే, స్వరాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు, ఉద్యమకారులకు ఆమె ఘన నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సరైన గుర్తింపు, గౌరవం దక్కాలని ఆమె కోరారు. అలాగే జూలై 2వ తేదీ లోపు అమరవీరుల కుటుంబాలకు పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ డిమాండ్లను నెరవేర్చకపోతే, తమ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ భగాయత్ వేదికగా ఒక భారీ ఉద్యమాన్ని ప్రారంభిస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా, పెద్ద ఎత్తున వంటా-వార్పు నిరసన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తామని తెలిపారు. అమరవీరుల త్యాగాలను మరవకుండా ఉద్యమ స్ఫూర్తికి అనుగుణంగా పాలన సాగించాలని హితవు పలికారు.

## మమత పార్టీకి భారీ షాక్..

మొదటిపేజీ తరువాయి - (టీఎంసీ) పార్టీలో చీలిక ఖాయమనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. మహారాష్ట్రలో శివసేన పార్టీకి ఎదురైన సంక్షోభంలాంటి పరిస్థితే ఇక్కడా పునరావృతం కానుందనే విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎదురైన ఓటమి, పార్టీ అంతర్గత పరిణామాలు ఈ వాదనలకు బలం చేకూరుస్తున్నాయి. పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ పిలిచిన కీలక సమావేశానికి 80 మంది ఎమ్మెల్యేలకు గాను కేవలం 20 మంది మాత్రమే హాజరవడంతో ఆ సమావేశాన్ని రద్దు చేయాల్సి వచ్చింది. ఇది పార్టీలో అసమ్మతి ఏ స్థాయిలో ఉందో తెలియజేస్తోంది. మరోవైపు, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలతో జూన్ 1న ఇద్దరు ఎమ్మెల్యేలు రితబ్రత బెనర్జీ, సందీపన్ సాహాలను పార్టీ నుంచి బహిష్కరించారు. దీంతో అసంతృప్తి మరింత పెరిగింది. టీఎంసీ మాజీ నేత, ప్రస్తుత బీజేపీ మంత్రి తపస్ రాయ్ మాట్లాడుతూ, టీఎంసీ చీలిక దిశగా పయనిస్తోందని, అంతర్గత కుమ్ములాటలే దీనికి కారణమని వ్యాఖ్యానించారు. పార్టీ గుర్తు కోసం సుమారు 50 మంది ఎమ్మెల్యేలు ఏకతాటిపైకి వచ్చే అవకాశం ఉందని కూడా ప్రచారం జరుగుతోంది. పార్టీని కొందరు హైజాక్ చేశారని బహిష్కృత నేతలు ఆరోపిస్తున్నారు. ఈ పరిణామాలపై మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించారు. కోల్‌కతాలో తన పార్టీ కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని ఆరోపిస్తూ మమతా బెనర్జీ భారీ ధర్నా నిర్వహించారు. "నేను పోరాడతాను లేదా చస్తాను" అని తేల్చి చెప్పారు. తమ పార్టీని బలహీనపరిచేందుకు బీజేపీ కుట్ర పన్నుతోందని ఆరోపించారు.ం

## దేశంలోనే 32,000 టన్నుల పసిడి.. ఇళ్లలోని బంగారం రీసైకిల్ చేద్దాం

మొదటిపేజీ తరువాయి - ప్రజలకు ఒక కీలక పిలుపునిచ్చారు. కొత్తగా బంగారం దిగుమతి చేసుకునే బదులుగా ఇళ్లలో, దేవాలయాల్లో నిరుపయోగంగా ఉన్న బంగారాన్ని రీసైక్లింగ్ చేయడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ఆయన సూచించారు. ఈ విధానం ద్వారా బంగారం దిగుమతులపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ప్రధాని అభిప్రాయపడ్డారు.

ఏటా బిలియన్ల డాలర్లను వెచ్చించి బంగారం దిగుమతి

భారత్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బంగారం వినియోగదారుగా ఉన్నప్పటికీ, దేశీయంగా ఉత్పత్తి చాలా స్వల్పం. ఈ కారణంగా ఏటా బిలియన్ల కొద్దీ డాలర్లను వెచ్చించి బంగారాన్ని దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ముఖ్యంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో మన దేశం సుమారు 72.4 బిలియన్ డాలర్ల విలువైన బంగారాన్ని దిగుమతి చేసుకుంది. ఇది ముడి చమురు తర్వాత దేశ దిగుమతి బిల్లులో అతిపెద్దది. బంగారం దిగుమతులకు చెల్లింపులు యూఎస్ డాలర్లలో చేయాల్సి రావడం వల్ల, రూపాయి విలువపై ఒత్తిడి పెరిగి, కరెంట్ అకౌంట్ లోటు విస్తరిస్తోంది.

దేశంలోని గృహాలు, దేవాలయాల్లో నిరుపయోగంగా వేల టన్నుల బంగారం

ఈ సమస్యకు పరిష్కారంగానే ప్రధాని రీసైక్లింగ్‌ను ప్రోత్సహిస్తున్నారు. అంచనాల ప్రకారం ప్రస్తుతం దేశంలోని గృహాలు, దేవాలయాల్లో దాదాపు 30,000 నుంచి 32,000 టన్నుల బంగారం నిరుపయోగంగా ఉంది. ఈ పాత ఆభరణాలు, నాణేలు, మరియు ఇతర బంగారు వస్తువులను కరిగించి, శుద్ధి చేసి, 99.9% స్వచ్ఛమైన బంగారంగా మార్చవచ్చు. ఈ బంగారాన్ని తిరిగి కొత్త ఉత్పత్తుల తయారీకి ఉపయోగించడం వల్ల దిగుమతుల అవసరం తగ్గుతుంది.

**రీసైక్లింగ్ విధానం ఆర్థిక వ్యవస్థకు ఎంతో ఉపయోగకరం**

పరిశ్రమ నిపుణులు సైతం ప్రధాని ప్రతిపాదనను సమర్థిస్తున్నారు. ముత్తూట్ ఎగ్జిమ్ సీఈఓ కీయూర్ షా అంచనా ప్రకారం దేశంలో ఉన్న మొత్తం బంగారంలో కేవలం 1% ఏటా రీసైక్లింగ్‌కు వచ్చినా, మన దిగుమతులు 25 నుంచి 30 శాతం వరకు తగ్గుతాయి. స్వస్తిక ఇన్వెస్ట్‌మార్ట్ పరిశోధన హెడ్ సంతోష్ మీనా మాట్లాడుతూ, వ్యవస్థీకృత రీసైక్లింగ్ విధానం విదేశీ మారక నిల్వలపై ఒత్తిడిని తగ్గించడమే కాకుండా వాణిజ్య లోటును నియంత్రించి, దేశాన్ని ఆత్మనిర్భర్ దిశగా నడిపిస్తుందని వివరించారు. ప్రధాని పిలుపును జ్యువెలరీ సంఘాలు స్వాగతించాయి. పాత బంగారాన్ని మార్చుకునే వారికి తక్కువ తరుగుతో కొత్త డిజైన్లు అందించే కార్యక్రమాలను ఇప్పటికే ప్రారంభించాయి. మరోవైపు బంగారం ధరలు రికార్డు స్థాయిలో ఉండటంతో వివాహాలు, ఉన్నత విద్య వంటి అవసరాల కోసం పాత నగలను మార్చుకోవడం వినియోగదారులకు కూడా లాభదాయకంగా మారింది. మొత్తంమీద దిగుమతి చేసుకునే వినియోగదారుగా కాకుండా, దేశంలో ఉన్న వనరులనే సమర్థంగా వాడుకునే ఆర్థిక వ్యవస్థగా మారాలనేది ఈ పిలుపు వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం.

# ఈ ప్రచారంలో నేను కూడా పాల్గొంటాను

మొదటిపేజీ తరువాయి - చేరువవుదాం" అనే నినాదంతో ఇంటింటి ప్రచారం చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. ఈ ప్రచారంలో తాను కూడా పాల్గొంటానని, సైకిల్‌పైనే ప్రజలను కలుస్తానని ఆయన ప్రకటించారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై జరిగిన రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌లో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండేళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు.

**సైకిల్ పవర్ చూపుదాం.. ప్రజలకు చేరువవుదాం**

ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని చంద్రబాబు సూచించారు. "జూన్ 25 నుంచి ఆగస్టు 10 వరకు, 45 రోజుల పాటు ఇంటింటి ప్రచారం చేపట్టాలి. రెండేళ్లలో ప్రభుత్వం సాధించిన ప్రగతిని ప్రతి గడపకు వివరించాలి. ఈ ప్రచారంలో భాగంగా సైకిళ్ల మీద వెళ్లి ప్రజలను కలవాలి. వీలైతే ఈ-సైకిళ్లు వాడాలి. నేను కూడా సైకిల్ మీదే ప్రచారంలో పాల్గొంటాను" అని ప్రకటించారు. ప్రధానిగా మోదీ 12 ఏళ్లు పూర్తి చేసుకోవడం, తాను నాలుగోసారి సీఎంగా కొనసాగడం వంటి అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల విజయాలపై పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని ఆదేశించారు.

**కార్యకర్తల సంక్షేమమే పార్టీకి ముఖ్యం**

టీడీపీ అనేది అందరి పార్టీ అని, ప్రతి వర్గాన్ని ఓన్ చేసుకోవాలని చంద్రబాబు అన్నారు. "సోషల్ రీ-ఇంజనీరింగ్‌తో పదవులు, సీట్లు కేటాయించాం. నామినేటెడ్ పదవుల్లోనూ ఇదే సూత్రాన్ని పాటిస్తున్నాం. కార్యకర్తల సాధికారత, సంక్షేమం గురించి ఆలోచించే ఏకైక పార్టీ టీడీపీ. మరణించిన కార్యకర్తల కుటుంబాలకు రూ. 5 లక్షల బీమా, వారి పిల్లల చదువులకు ప్రత్యేక పాఠశాల, నైపుణ్య శిక్షణతో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం. ప్రతి కార్యకర్త ఆరోగ్యంగా ఉండేందుకు ఎంతైనా ఖర్చు చేస్తాం" అని భరోసా ఇచ్చారు. నాయకులు కూడా కార్యకర్తలను ఆదుకునే విషయంలో ఇదే విధంగా ఆలోచించాలని సూచించారు. గత ప్రభుత్వంలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెడుతున్నామని, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో రాష్ట్రానికి పోయిన బ్రాండ్‌ను తిరిగి తీసుకొచ్చామని తెలిపారు.

**వన్ టైమ్ ఎమ్మెల్యేలుగా మిగలొద్దు**

కొత్తగా గెలిచిన ఎమ్మెల్యేలకు ఆయన కీలక సూచనలు చేశారు. "కొత్త ఎమ్మెల్యేలు వన్ టైమ్ ఎమ్మెల్యేలుగా మిగిలిపోకూడదు. మళ్లీ మళ్లీ గెలవాలి. అభివృద్ధి, సుపరిపాలనతో పాటు ప్రజాప్రతినిధుల వ్యవహార శైలి కూడా ఓట్లను ప్రభావితం చేస్తుంది. ప్రజల కోసం ఎంత పని చేసినా నోరు అదుపులో పెట్టుకోకుంటే నష్టం జరుగుతుంది. కార్యకర్త నుంచి నాయకుడి వరకు ప్రతి ఒక్కరికీ క్యారెక్టర్, ట్రస్ట్ చాలా ముఖ్యం," అని హితవు పలికారు.

# తెలంగాణ ఏమైనా మీ అయ్య జాగీరా?

మొదటిపేజీ తరువాయి - ఎనలేని ప్రేమ ఉందని జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. తనపై కొందరు చేస్తున్న విమర్శలు, బెదిరింపుల నేపథ్యంలో ఆయన మంగళవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఘాటుగా స్పందించారు. ఇకపై తెలంగాణలో జరిగే ఎన్నికల్లో జనసేన పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుందని సంచలన ప్రకటన చేశారు. ఈ నిర్ణయంతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి తెరలేపారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "హైదరాబాద్‌లో ఎలా అడుగు పెడతావని, ఇక్కడ నీకేం పని అని కొందరు నన్ను ప్రశ్నిస్తున్నారు. దాడులు చేస్తామని హెచ్చరిస్తున్నారు. తెలంగాణ ఏమైనా వాళ్ల అయ్య జాగీరా? ఇలాంటి బెదిరింపులకు భయపడే వ్యక్తిని నేను కాదు," అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఆంధ్రప్రదేశ్‌లో తనను తిరగనివ్వబోమని బెదిరించినప్పుడు, తన 'వారాహి' వాహనానికి అనుమతులు ఇచ్చి అండగా నిలబడింది తెలంగాణ సమాజమేనని ఆయన గుర్తుచేశారు. జనసేన పార్టీ పుట్టిందే తెలంగాణ నడిబొడ్డున అని, ఈ గడ్డ రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత తనకు ఉందని స్పష్టం చేశారు.

**విభజన తీరునే వ్యతిరేకించాను**

తాను ఎన్నడూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు వ్యతిరేకం కాదని పవన్ కల్యాణ్ మరోసారి స్పష్టం చేశారు. "రాష్ట్రాన్ని విభజించిన తీరును మాత్రమే నేను వ్యతిరేకించాను. పార్లమెంట్ తలుపులు మూసి, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించడాన్ని తప్పుపట్టాను. అంతేగానీ, తెలంగాణ ప్రజల ఆకాంక్షను నేను ఎప్పుడూ గౌరవించాను. సామాజిక తెలంగాణ రావాలన్నదే నా ఆకాంక్ష" అని వివరించారు. ఒక విశ్లేషకుడు చేసిన వ్యాఖ్యలతో మొదలైన వివాదాన్ని పట్టుకుని, ప్రెస్ క్లబ్‌లో సమావేశాలు పెట్టి మరీ తనను తిట్టే స్థాయికి కొందరు దిగజారారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్**

తనపై వస్తున్న భూకబ్జా ఆరోపణలపైనా పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. "హైదరాబాద్‌లో నేను ఒక చెరువును కబ్జా చేశానని ఆరోపిస్తున్నారు. నేను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నా. ఆ భూమిని పరిశీలించండి. నేను కబ్జా చేశానని నిరూపణ అయితే, ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా ప్రభుత్వం ఆ భూమిని స్వాధీనం చేసుకోవచ్చు. నాపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవచ్చు" అని బహిరంగ సవాల్ విసిరారు. తనకు అధికారం మీద ఆశ లేదని, ఏపీలోనే తాను అధికారాన్ని ఆశించలేదని, అలాంటిది తెలంగాణలో ఎందుకు ఆశిస్తానని ప్రశ్నించారు. వ్యవస్థలో మార్పు తీసుకురావడమే తన ఏకైక లక్ష్యమని పునరుద్ఘాటించారు.

**క్షేత్రస్థాయిలోకి జనసేన.. ఇక పోటీయే**

తెలంగాణలో పార్టీని బలోపేతం చేయాలని, ఎన్నికల్లో పోటీ చేయాలని క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తలు ఎప్పటినుంచో కోరుతున్నారని పవన్ తెలిపారు. "ఇన్నాళ్లు ఓపిక పట్టాం. ఇకపై ఊరుకునేది లేదు. నేనే స్వయంగా తెలంగాణ అంతటా పర్యటిస్తాను. రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుంది. ఎవరు ఏం చేసుకుంటారో చూసుకోండి" అంటూ తన రాజకీయ ప్రత్యర్థులకు గట్టి హెచ్చరిక జారీ చేశారు. తనను విమర్శిస్తున్న నాయకులు కనీసం ఆదిలాబాద్ అడవుల్లో కూడా పర్యటించి ఉండరని, తనకు తెలంగాణలోని ప్రతి మూల తెలుసని ఆయన అన్నారు. ఈ ప్రకటనతో తెలంగాణ రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి - డాలర్లు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా నిలబెట్టాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. దీనికి ప్రజల అండదండలు, సహకారం కావాలని కోరారు. ప్రజల ఆశీర్వాదంతో ఈ లక్ష్యాన్ని చేరుకుంటామని విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధికి ప్రతిఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాల్లో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు ఆయన, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం సీఎం జాతీయ జెండాను ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. రెండున్నరేళ్లలో అన్ని ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌పై అభిమానం చూపారని సీఎం రేవంత్ తెలిపారు. ఈ ఆదరణ తమ ప్రభుత్వంపై మరింత బాధ్యతను మోపిందన్నారు. ఏ రాష్ట్రంలోనూ లేని తరహాలో తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రాచరిక ఆలోచనలను ఓడించి ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించారని వ్యాఖ్యానించారు. 30 నెలల్లో ప్రజల ఆశలు, ఆశయాలను నెరవేర్చడంలో విజయం సాధించామని పేర్కొన్నారు. 2047 విధాన పత్రంలో రైతులకు ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. రాష్ట్రంలో 2.36 కోట్ల టన్నుల పంట దిగుబడులు రావడం గర్వకారణమన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రైతుల నుంచి చివరి గింజ వరకూ కొంటామని పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో జొన్న, మొక్కజొన్న సాగు గణనీయంగా పెరిగినట్లు వెల్లడించారు. తెలంగాణ హక్కుల సాధన కోసం అన్ని వేదికల్లో పోరాడుతున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్ట్‌కు తిరిగి ప్రాణం పోస్తున్నామని పేర్కొన్నారు. తుమ్మిడిహట్టి నిర్మాణం కోసం మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్లు చెప్పారు. మరోవైపు తెలంగాణ మహిళలు దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. ఆడబిడ్డలను పారిశ్రామికవేత్తలుగా మార్చేందుకు రూ.లక్ష కోట్ల రుణాలిస్తామని తెలిపారు. ఇప్పటికే రూ.60 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు అందజేశామన్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలు రూ.10 వేల కోట్ల విలువైన ప్రయాణాలు సాగించారన్నారు. తెలంగాణ సాధన కోసం నిరుద్యోగ యువత పోరాటం చేసిందని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేశారు. ఉద్యోగ నియామక ప్రక్రియను పకడ్బందీగా చేపడుతున్నట్లు తెలిపారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యం పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మరోవైపు పేదల జీవన స్థితిగతులు ఎలా ఉంటాయో తనకు తెలుసని తెలిపారు. అందుకే ఇందిరమ్మ ఇండ్ల కోసం రూ.20,400 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. 4.5 లక్షల ఇళ్లు నిర్మించాలన్నది ప్రభుత్వం లక్ష్యమని వెల్లడించారు. ఈ ఏడాది మూడున్న లక్షల ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు.

# సీఎం విజయ్‌తో చిదంబరం అత్యవసర భేటీ.. ఎందుకోసం?

మొదటిపేజీ తరువాయి - సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ కేంద్ర మంత్రి పి.చిదంబరం మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి, టీవీకే అధినేత విజయ్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రం నుంచి ఖాళీగా ఉన్న ఒక రాజ్యసభ స్థానానికి ఉపఎన్నిక జరగనున్న నేపథ్యంలో ఈ భేటీ రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

**కాంగ్రెస్ అభ్యర్థన**

కొత్తగా అధికారంలోకి వచ్చిన టీవీకే ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ బయట నుంచి మద్దతు ఇస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం అసెంబ్లీలో ఆ పార్టీకి ఐదుగురు ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ నేపథ్యంలో ఖాళీ అయిన రాజ్యసభ స్థానాన్ని దక్కించుకోవాలని కాంగ్రెస్ అధిష్ఠానం గట్టిగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. తమ పార్టీ అభ్యర్థికి అధికార కూటమి మద్దతు ఇవ్వాలని చిదంబరం సీఎం విజయ్‌ను కోరారని తెలుస్తోంది. హైకమాండ్ సూచన మేరకే ఆయన ముఖ్యమంత్రిని కలిసినట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

**ఎందుకు ఈ ఉపఎన్నిక?**

గతంలో ఏఐఏడీఎంకే తరఫున రాజ్యసభ సభ్యుడిగా ఉన్న షణ్ముగం ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో మైలం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. దాంతో ఆయన తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడంతో ఈ ఖాళీ ఏర్పడింది. ఈ స్థానాన్ని భర్తీ చేయడానికి కేంద్ర ఎన్నికల సంఘం ఉపఎన్నిక షెడ్యూల్ విడుదల చేసింది. ప్రస్తుతం అసెంబ్లీలో ఉన్న బలాల ప్రకారం ఈ సీటును గెలుచుకునే పూర్తి అవకాశం అధికార టీవీకే కూటమికే ఉంది.

**సీఎం విజయ్ నిర్ణయం ఏంటి?**

తమిళనాడు అసెంబ్లీలో టీవీకే పార్టీకి సొంతంగా 107 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. మిత్రపక్షాల మద్దతు కూడా ఉండటంతో ఆ పార్టీ ఏకపక్షంగా గెలిచే పరిస్థితి ఉంది. అయితే ఈ సీటును కాంగ్రెస్‌కు కేటాయించాలా? లేదా తమ పార్టీ అభ్యర్థినే బరిలోకి దించాలా? అనే అంశంపై సీఎం విజయ్ ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీనిపై తమ పార్టీ సీనియర్ నాయకులు, కూటమిలోని ఇతర భాగస్వామ్య పక్షాలతో చర్చించి తుది నిర్ణయం ప్రకటిస్తామని విజయ్ పేర్కొన్నట్లు తెలుస్తోంది.

## రుద్రమ్-2 క్షిపణిని విజయవంతంగా పరీక్షించిన రక్షణశాఖ

మొదటిపేజీ తరువాయి - సంయుక్తంగా 'రుద్రమ్-2' క్షిపణిని విజయవంతంగా పరీక్షించాయి. గగనతలం నుంచి ఉపరితల లక్ష్యాలను ఛేదించే ఈ క్షిపణిని సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానం నుంచి ప్రయోగించినట్టు రక్షణశాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జరిపిన పలు రకాల పరీక్షల్లో రుద్రమ్?-2 క్షిపణి అన్ని ప్రమాణాలను అందుకున్నట్టు వెల్లడించారు. క్షిపణి ప్రయోగం తర్వాత మార్గాన్ని స్వయంగా నిర్ణయించుకుని అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాన్ని ఛేదించినట్టు పేర్కొన్నారు. ఒడిశాలోని చాందీపుర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్‌లో ఈ పరీక్షను నిర్వహించారు. క్షిపణి ప్రయోగం విజయవంతం కావడంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. డీఆర్?డీఓ, వైమానిక దళం, క్షిపణి తయారీలో పాలుపంచుకున్న ఇతర సంస్థలను ఆయన ప్రశంసించారు.

**మూతపడిన జిల్లా మ్యూజియం**

పూరీ జిల్లా మ్యూజియం పరిస్థితి కూడా ఆందోళనకరంగానే ఉంది. శ్రీక్షేత్ర చరిత్రకు సంబంధించిన అనేక విలువైన వస్తువులు అక్కడ ఉన్నప్పటికీ నిర్వహణ లేకపోవడంతో మ్యూజియం దాదాపు మూతపడింది. ఒకప్పుడు జిల్లా పాఠశాల సమీపంలోని అద్దె భవనంలో నడిచిన ఈ మ్యూజియంలో ప్రస్తుతం సిబ్బంది కూడా లేరని సమాచారం. ఫలితంగా సందర్శకులకు తలుపులు మూసివేశారు.

**శంకుస్థాపనకే పరిమితమైన శ్రీక్షేత్ర సాంస్కృతిక మ్యూజియం**

శ్రీక్షేత్ర సాంస్కృతిక మ్యూజియం ప్రాజెక్టుకు 2008 ఫిబ్రవరి 29న శంకుస్థాపన జరిగింది. అప్పటి రెవెన్యూ మంత్రి మహేశ్వర్ మహంతి దీనికి శిలాఫలకం ఆవిష్కరించారు. బలియాపండా ప్రధాన రహదారి వద్ద 4 ఎకరాలకు పైగా భూమిలో మ్యూజియాన్ని నిర్మించాలని నిర్ణయించారు. సుమారు రూ.9.27 కోట్ల వ్యయంతో ప్రాజెక్టు చేపట్టాలని ప్రతిపాదించారు. మొదటి దశలో రూ.25 లక్షలు విడుదల చేసి ప్రహరీ గోడ నిర్మించారు. తాగునీటి సదుపాయం కూడా కల్పించారు. అయితే ఆ తర్వాత ప్రాజెక్టు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ప్రస్తుతం ఆ ప్రాంతం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని స్థానికులు చెబుతున్నారు.

**త్వరలో పనులు ప్రారంభమవుతాయా?**

శ్రీమందిర్ నిర్వహణ కమిటీ సభ్యుడు మధుసూదన్ సింఘారీ స్పందిస్తూ, జగన్నాథ బల్లభ్ మ్యూజియంపై ఇప్పటికే కమిటీలో చర్చ జరిగిందన్నారు. జగన్నాథ బల్లభ్ ఉద్యానవనాన్ని భవ్యంగా అభివృద్ధి చేసే ప్రణాళికలో భాగంగా మ్యూజియాన్ని కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదేవిధంగా శ్రీమందిరం సమీపంలో జగన్నాథ సంస్కృతికి సంబంధించిన వివరణ కేంద్రాన్ని

## అంతా కాగితాలకే పరిమితం! పూరీ జగన్నాథ్?

మొదటిపేజీ తరువాయి - లక్షలాది మంది భక్తులు, పర్యాటకులు ఇక్కడికి వస్తుంటారు. అయితే జగన్నాథ సంస్కృతి, సంప్రదాయాలు, చరిత్ర గురించి సమగ్ర సమాచారం అందించే ఒక మ్యూజియం కూడా లేకపోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. శ్రీక్షేత్రాన్ని ప్రపంచ స్థాయి వారసత్వ నగరంగా తీర్చిదిద్దుతామని ప్రభుత్వం చెబుతున్నా, జగన్నాథ సంస్కృతిని పరిచయం చేసే మ్యూజియం లేకపోవడంపై ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం పూరీలో ఉన్న జిల్లా మ్యూజియం, నేతాజీ మ్యూజియం దాదాపు మూతపడిన పరిస్థితిలో ఉన్నాయి. సిబ్బంది కొరత, నిర్వహణ లోపాల కారణంగా పర్యాటకులకు అందుబాటులో లేకుండా పోయాయి. దీంతో పూరీకి వచ్చే వేలాది మంది సందర్శకులు జగన్నాథ సంస్కృతి, శ్రీక్షేత్ర చరిత్ర, సంప్రదాయాల గురించి తెలుసుకునే అవకాశాన్ని కోల్పోతున్నారు. ఇప్పటికే ఎన్నో ఏళ్ల క్రితమే జగన్నాథ బల్లభ్ మ్యూజియం, శ్రీక్షేత్ర సాంస్కృతిక మ్యూజియం ఏర్పాటు చేస్తామని ప్రకటించినా అవి ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు. దీంతో ఆ ప్రాజెక్టులు కేవలం ప్రకటనలకే పరిమితమయ్యాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**ముందుకు సాగని జగన్నాథ బల్లభ్ మ్యూజియం**

2011లో జగన్నాథ బల్లభ్ మఠాన్ని అభివృద్ధి చేసి అక్కడ మ్యూజియం ఏర్పాటు చేయాలని శ్రీమందిర్ పరిపాలన ప్రణాళిక రూపొందించింది. ఆలయానికి వచ్చే భక్తులు, పర్యాటకులు ముందుగా జగన్నాథుడి చరిత్ర, సంప్రదాయాల గురించి తెలుసుకునేలా ఆ మ్యూజియాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ప్రాజెక్టు చేపట్టారు. దీనికోసం సుమారు రూ.17 కోట్ల నిధులు కేటాయించారు. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో 2015లో నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యాయి. అనంతరం 2017లో జగన్నాథ బల్లభ్ ప్రాంతాన్ని హెరిటేజ్ పార్క్‌గా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. ఇందుకోసం రూ.30 నుంచి రూ.40 కోట్ల వరకు వ్యయం అవుతుందని అంచనా వేశారు. అయితే మ్యూజియం భవనం నిర్మాణం జరిగినప్పటికీ ఇప్పటివరకు అందులో మ్యూజియం ఏర్పాటు కాలేదు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన భవనం ప్రస్తుతం నిరుపయోగంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. సరైన వినియోగం లేకపోవడంతో అది శిథిలావస్థకు చేరుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**మ్యూజియం అవసరం ఎంతో!**

పూరీ ఒక చారిత్రక నగరమని, ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే పర్యాటకులకు జగన్నాథ సంస్కృతి గురించి వివరించే కేంద్రం తప్పనిసరిగా ఉండాలని పలువురు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా విదేశీ పర్యాటకులు శ్రీమందిరంలోకి ప్రవేశించలేని పరిస్థితుల్లో, మ్యూజియం ద్వారా వారికి జగన్నాథ సంప్రదాయాలను పరిచయం చేయవచ్చని చెబుతున్నారు. రథయాత్ర నమూనాలు, రథచక్రాలు, మహాప్రభువు విభిన్న వేషాలు, ఆలయంలో జరిగే పండుగల ఫొటోలు, ఆచార వ్యవహారాలకు సంబంధించిన వివరాలు ఒకేచోట అందుబాటులో ఉంటే పర్యాటకులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉందన్నారు. మహాప్రభువు వేషాలు, నిత్యకర్మలు, పండుగలు, ఆచారాలపై సమాచారం అందించేలా కేంద్రాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా

## మోర్తాడ్ లో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కమ్మర్పల్లి మండల **జూన్ 02 నిజం న్యూస్:** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ లోని బిజెపి పార్టీ కార్యాలయం ముందు, అమరవీరుల స్థూపం వద్ద మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ఆల్మెట్టి శ్రీకాంత్ ఆధ్వర్యంలో, బిజెపి జిల్లా కార్యదర్శి సంఘం అనిల్ కుమార్, బిజెపి మండల నాయకులు బొబిడి మోహన్, భావాల నరసయ్య, తీగల రమేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ బి.జి గంగారం, జక్క విజయ్, అకిరా నందన్, చంద్రశేఖర్, పలువు బిజెపి నాయకులు మంగళవారం రోజున తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలంగాణ తల్లి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, ఘన నివాళు లర్పించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు



జిల్లా బ్యూరో ఇన్చార్జి జోగులాంబ గద్వాల్ జిల్లా విష్ణు వర్ధన్ గౌడ్ **జూన్ 02 నిజం న్యూస్:** హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే జూరాల ప్రాజెక్టు గుడ్డేందొడ్డి రిజర్వాయర్ తదితర పరిశీలించడానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈనెల 4న సీఎం రేవంత్ రెడ్డి ధరూరు మండలంలోని జూరాల ప్రాజెక్టు గుడ్డేందొడ్డి రిజర్వాయర్, తదితర పరిశీలించడానికి జిల్లాలో పర్యటిస్తున్న నేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, వనపర్తి ఎస్పీ సునీత రెడ్డితో కలిసి ప్రాజెక్టు తదితర పరిసర ప్రాంతాల్లో హెలిపాడ్ నిర్మాణం, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. జూరాల ప్రాజెక్టు సమీపంలోని రేవులపల్లి గ్రామం జెన్కో క్వార్టర్స్ లో, రామాలయం పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో, తదితర ప్రాంతాల్లో హెలిపాడ్ ఏర్పాటు చేసేందుకు చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెలిపాడ్ నుంచి ఆయా ప్రాజెక్టను సందర్శించే దారిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా పోలీస్ బందోబస్తు నియమించాలన్నారు. రెండు రోజులే సమయం ఉండడంతో సీఎం పర్యటించే కాన్వాయ్ రహదారులను మరమ్మత్తు చేయించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు ఉంటే సరి చేయించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. అవసరమైన చోట బారికేడ్లతో పాటు ఇతర ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు ఈ పర్యటనలో గద్వాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, అదనపు కలెక్టర్ మధుమోహన్, ఆర్డీవో శ్రీనివాసరావు, డిఎస్పి మొగిలయ్య, ఇరిగేషన్ ఈఈ సంజీవ్ ప్రసాద్, ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు, తదితరులున్నారు. జారీ చేయువారు: డీపీఆర్ఓ జోగులాంబ గద్వాల జిల్లా

## తెలంగాణ ఆవిర్బవ దినోత్సవం బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఆర్మూర్ నాయకులు,



ఆర్మూర్ పట్టణ కేంద్రంలో **జూన్ 02 నిజం న్యూస్:** దీ=ూ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు తెలంగాణ తొలి మైఖ్యమంత్రి కెసిఆర్ పిలుపు మేరకై దీ=ూ వర్కింగ్ ప్రెసిడెంట్ అయినా ఖు= ఆదేశాల అనుసరం దీ=ూ నిజామాబాద్ జిల్ల అధ్యక్షులు అర్మూర్ మాజీ ఎమ్మెల్యే లిజీవన్ రెడ్డి సూచనల మేరకు ఆర్మూర్ బి. అర్. ఎస్. పార్టీ పట్టణ అధ్యక్షులు పూజ నరేంధర్ ఆధ్వర్యంలో ఆర్మూర్ అంబేత్కర్ చౌరస్తా లొ గల దీ=ూ పార్టీ గద్దె వద్ద తెలంగాణ ఆవిర్బవ దినోత్సవశీ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. జూన్ 2 తెలంగాణా ఆవిర్బవ దినోత్సవం సందర్బంగ ప్రతి సంవత్సరం జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జరుపుకుంటారు. ఎన్నో దశాబ్దాల సుదీర్ఘ పోరాటం, వేలాది మంది అమరవీరుల త్యాగాల ఫలితంగా 2014 జూన్ 2న భారతదేశపు 29వ రాష్ట్రంగా తెలంగాణ అధికారికంగా ఆవిర్భవించింది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం విశేషాలు తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన ఈ ప్రత్యేక దినానికి సంబంధించిన ముఖ్యమైన విషయాలు ఇక్కడ ఉన్నాయి:ఏర్పాటు: 2014 జూన్ 2.నినాదం: "నిధులు, నీళ్లు, నియామకాలు" అనే నినాదంతో తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగింది.వేడుకలు: రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, మరియు ప్రధాన వేదికల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి, అమరుల త్యాగాలను స్మరించుకుంటారు. సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తారు ఇట్టి కార్యక్రమం లొ దీతిం పార్టీ కౌన్సిలర్ లు గుంజల పృధ్వి రాజ్, దినేష్ సీనియర్ నాయకులు పోలా సుధాకర్, సుంకరి రవి,ప్రవీణ్,కళ్యాణ్, బోడమిడి నర్సయ్య,జిజి రామ్, ఈగ గంగాధర్,నచ్చు చిన్న రెడ్డి, ఇందూర్ విజయ్,ఆటో లింబాద్రి, సాగర్,ఎంజే రాము, బి.అర్.ఎస్.పార్టీ ఆర్మూర్ మండలం అధ్యక్షులు అగ్గు క్రాంతి, బి.అర్.ఎస్.పార్టీ ాజ సెల్ అధ్యక్షులు జన్నే పల్లి రంజిత్, ముస్లిం నాయకులు తైసీమ్, రహమద్ భాయ్, అంజాద్, మాలిక్ బాబా మరియు ఎతీం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు నగేష్ రెడ్డి ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రొద్దుటరి వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు



**జూన్ 02 నిజం న్యూస్:** ఆర్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అధ్యక్షులు ఆర్మూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిన్న రెడ్డి మరియు నిజామాబాద్ మాజీ గ్రంధాలయ చైర్మన్ మారా చంద్రమోహన్ రెడ్డి అధ్యక్షతన అంకాపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి, అమరవీరులకు నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చినటువంటి సోనియాగాంధీకి, కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉందంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతో సాధ్యమని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చిన తర్వాత అనేక నిధులను కేటాయించి గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కే గ్యాస్ సిలిండర్, అన్ని వర్గాల వారికి సముచిత న్యాయం కల్పిస్తూ, అనేక ఉద్యోగ నియామకాలు చేయడం జరిగినది. అదేవిధంగా అమరుడైన శ్రీకాంత్ చారి తల్లికి కి రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్గా నియమించడం జరిగినది. ఈ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నూతన పింఛన్లను మంజూరు చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు కొత్త మంజూరు పత్రాలు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు ... ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు....

## ఆర్మూర్ ఆర్డీవోగా పూర్తి బాధ్యతలు రాహుల్

### పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపిన సుంకే శ్రీనివాస్



ఆర్మూర్ పట్టణ కేంద్రంలో **జూన్ 02 నిజం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆర్మూర్ ఆర్టీవోగా పూర్తి బాధ్యతలు స్వీకరించిన రాహుల్ కి శుభాకాంక్షలు.ఈ ప్రత్యేక సందర్భంలో ఆర్మూర్ మహాత్మా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు సుంకే శ్రీనివాస్ ఆర్టీవో రాహుల్ ని కలిసి, ఆయనకు పూలగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించి తమ అభినందనలు తెలియజేశారు.

# దేశంలోనే అగ్రగామిలో నిలిపిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ దే

### భీంగల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు వెల్లడి..



భీంగల్ మండల **జూన్ 02 నిజం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర సాధనకై తన ప్రాణాలను పణంగా పెట్టి, వచ్చిన తెలంగాణను టిఆర్ఎస్ పార్టీ స్థాపించి అధికారంలోకి వచ్చిన 10 సంవత్సరాలలోనే తెలంగాణ రాష్ట్రాన్ని సంక్షేమ అభివృద్ధి పథకాల్లో దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ దేనని భీంగల్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు దొనకంటి నరసయ్య, మాజీ ఎంపీపీ ఆర్మూర్ మహేష్, మాజీ జెడ్పిటిసి చౌట్పల్లి రవి, సొసైటీ చైర్మన్ శివ సారీ నరసయ్య, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మోయిజ్, కౌన్సిలర్లు బోదిరేనరసయ్య, నీలం రవి, మల్లెల ప్రసాద్, గున్నాల భగత్ లు కొనియాడారు. మంగళవారం రోజున తెలంగాణ ఆవిర్భావ దినోత్సవన్ని పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల కేంద్రంలో గల తెలంగాణ తల్లికి పూలమాలలు వేసి, జాతీయ జెండాను ఆవిష్కరించి, అమరవీరులకు ఘన నివాళులర్పించారు. అనంతరం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, త్యాగాల చరిత్రకు న్యాయం జరిగిన రోజు అని, అవమానాల అధ్యాయానికి ముగింపు పలికిన రోజని, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ పథకాన్ని సగర్వంగా జాతీయ జెండాను ఎగిరించిన రోజని, నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను సాకారం చేసిన రోజు అని వారన్నారు. రాష్ట్ర సాధనకై మాజీ సీఎం కేసీఆర్ సబ్బండ వర్గాలను ఏకం చేసి ఉద్యమించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన రోజని వారన్నారు. సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్లపాటు కంటికి రెప్పలా కాపాడుతూ, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పరచి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా మాజీ సీఎం కేసీఆర్ నిలిపారని వారన్నారు. మళ్లీ వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, మళ్లీ తెలంగాణ రాష్ట్రం లోఅన్ని వర్గాల ప్రజల మరింత అభివృద్ధికి కృషి చేస్తూ సమస్యలు లేని తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చి దిద్దుతారని వారన్నారు. కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, మిత్రులు,శ్రేయోభిలాషులు, తదితరులు, పాల్గొన్నారు.

# తెలంగాణ ఉనికిని, అస్తిత్వాన్ని కనుమరుగు చేసేందుకు ఐక్యంగా కుట్రలు

### మరొక పోరాటానికి సిద్ధం కావాలని వేముల పిలుపు...


బాల్కొండ మండల **జూన్ 02 నిజం న్యూస్:** తెలంగాణ సమాజం ఎంతో పోరాడి, ఎందరో అమరవీరుల త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని, ఇక్కడి అస్తిత్వాన్ని కనుమరుగు చేయడానికి కొన్ని శక్తులు, మళ్లీ కుట్రలు, కుతంత్రాలు పన్నుతున్నారని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ, జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. నిజామాబాద్ జిల్లాబాల్కొండ నియోజవర్గం మండల కేంద్రం లోని బాల్కొండ లోని నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2001వ సంవత్సరంలో కేసీఆర్ మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించినప్పుడు, ఒంటిచేత్తో, ఒక్కరిగానే బయలుదేరారని వేముల గుర్తుచేశారు. డా. బి.ఆర్. అంబేద్కర్ సూచించిన విధంగా---సమీకరించు, బోధించు, పోరాడు" అనే సిద్ధాంతాన్ని ఆకలింపు చేసుకుని, 14 సంవత్సరాల పాటు అలుపెరుగని పోరాటం చేశారు. ఎలాంటి హింసకు తావులేకుండా, కేవలం ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారానే, ఎన్నికల్లో తెలంగాణ వాదాన్ని గెలిపించి, పార్లమెంట్ ద్వారా తెలంగాణను సాధించి పెట్టారని స్పష్టం చేశారు. నాడు కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు భయపడి తెలంగాణకు అనుకూలంగా లేఖలు ఇచ్చేలా రాజకీయ అనివార్యతను సృష్టించిన ఘనత కేసీఆర్ దేనన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ పదేళ్ల పాలనలో ఊహించని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి అమలు చేసిన ఘనత కేసిఆర్ దేనని కొనియాడారు. నాడు 200 ఉన్న పెన్షన్ను 2,000 కు పెంచి,పేదల కడుపు నింపారు. పేద కుటుంబాల్లో ఆడపిల్లల పెళ్లిళ్లు భారం కాకూడదని సదుద్దేశంతో 'కళ్యాణలక్ష్మి', 'షాదీ ముబారక్' పథకాలను అమలు చేసి ఆడపిల్లల తల్లిదండ్రులకు అండగా నిలిచారని ఆయన అన్నారు. ఆడబిడ్డ పుడితే 'కేసీఆర్ కిట్' ఇచ్చి ఆదుకున్నారు. బీడీ కార్మికులైన అక్కాచెల్లెళ్లకు కూడా పెన్షన్లు ఇచ్చారు. రైతాంగానికి 24 గంటల ఉచిత కరెంట్, వాగులు-వంకల్లో చెక్ డ్యామ్లు కట్టి,భూగర్భ జలాలను పెంచారు. తద్వారా వరిధాన్యాల ఉత్పత్తిలో తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ స్థానానికి చేర్చారు. నాట్లు వేయడానికి ముందే పెట్టుబడి సాయం కింద 'రైతుబంధు', రైతు చనిపోతే ఆ కుటుంబానికి 5 లక్షల 'రైతుబీమా' అందించిన ఘనత కేసీఆర్ దే. కానీ నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుబంధును, నాట్లు వేసేటప్పుడు కాకుండా, ఓట్ల అప్పుడు ఇవ్వాలని చూస్తోందని విమర్శించారు. "ఓట్లు ఉంటే రైతుబంధు, ఓట్లు లేకపోతే నో రైతుబంధు" అన్న చందంగా మార్చారని, రైతుబీమాను పక్కన పడేసి ఏదో కుటుంబ బీమా అంటున్నారని మండిపడ్డారు. తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బక్కని నరసింహులు ఆంధ్రాకు వెళ్లి చంద్రబాబు నాయుడు ముందర, ఆ మహానాడు సభలో,డిక్షనరీలోనే తెలంగాణ అనే పదమే లేదు, అని మాట్లాడటంపై వేముల తీవ్రంగా ధ్వజమెత్తారు. తెలంగాణోడై ఉండి, ఇక్కడి పార్టీకి అధ్యక్షుడై ఉండి తెలంగాణ పదం లేదు అంటుంటే,ఇక్కడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు ఖండించలేదు అని ప్రశ్నించారు. కేంద్రంలోని బీజేపీ మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు సైతం ఆ నాయకులను ఎందుకు నిలదీయడం లేదని అడిగారు. అలాగే ఆంధ్రా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మా కోనసీమలో కొబ్బరికాయలు ఎండిపోతుంటే, తెలంగాణోళ్ల దిష్టి తగిలింది, అని వెటకారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలైన పులి కే.సీ.ఆర్.ఇవాళ ప్రభుత్వం అధికారంలో లేకపోవడం వల్లే వీళ్లందరికీ మళ్లీ ధైర్యం వచ్చి కుక్కలలా మొరుగుతున్నారని వేముల తీవ్ర పదజాలంతో దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ నైజాన్ని ఎండగడుతూ, 2004లో టీఆర్ఎస్ పార్టీతో పొత్తు పెట్టుకుని, గెలవగానే తెలంగాణ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ఐదేళ్లు సాగదీసిందన్నారు. చివరికి 2009లో కేసీఆర్, చావో రేవో తేల్చుకునేలా 11 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి, తెలంగాణ అగ్నిగుండంలా మారితేనే సోనియా గాంధీ ప్రకటన చేశారని, కానీ మళ్లీ ఆంధ్రావాళ్లు బెదరగొట్టగానే వెనక్కి తగ్గారని గుర్తుచేశారు. మాట ఇచ్చి వెనక్కి తగ్గడం వల్లే, వేలాది మంది తెలంగాణ బిడ్డలు నిరాశతో ఆత్మహత్యలు చేసుకున్నారని, ఆ చావులకు కాంగ్రెస్, సోనియా గాంధీలే కారణమని స్పష్టం చేశారు. నాడు తెలుగుదేశంలో ఉన్నప్పుడు సోనియా గాంధీని 'వేయి మంది బిడ్డలను బలిగొన్న బలిదేవత' అన్న ఇదే రేవంత్ రెడ్డి, ఇవాళ సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిందని మాయమాటలు చెబుతున్నారని, ఇందులో ఏది నిజమో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం పార్లమెంట్లో "తల్లిని చంపి బిడ్డను వేరు చేశారు.(తెలంగాణ తల్లిని చంపి తెలంగాణను ఇచ్చారు)" అని మాట్లాడారని గుర్తుచేశారు. ఇవాళ అధికారంలో ఉన్న పెద్దలకు తెలంగాణ ఉద్యమంతో ఎలాంటి సంబంధం లేదని, అందుకే వారికి తెలంగాణపై సోయి (అవగాహన) లేదని ప్రశాంత్ రెడ్డి అన్నారు. నరేంద్ర మోదీ, రేవంత్ రెడ్డి,



చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్.. వీరంతా ఒకటై మోసం చేస్తూ, తెలంగాణ ఉనికినే లేకుండా చేయాలని చూస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక ఉద్యమకారుడిగా, ఉద్యమంలో పనిచేసిన వ్యక్తిగా నా గుండె తరుక్కుపోతోంది. మనమందరం చాలా జాగ్రత్తగా, మళ్లీ సమిష్టిగా అన్ని వర్గాల ప్రజలు ఏకతాటిపై వచ్చి వ్యవహరించవలసిన సమయం వచ్చిందన్నారు. తెలంగాణ ఉనికి ప్రశ్నార్థకం అవుతున్న వేళ, ప్రతి ఒక్కరూ జాగ్రత్త పడాలి. ఈ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ స్ఫూర్తిని తీసుకొని, ఉనికిని కాపాడుకోవడానికి అవసరమైతే, మరొక తెలంగాణ ఉద్యమానికి, పోరాటానికి ప్రతి బిడ్డా సన్నద్ధం కావాలని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గస్థాయి టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, తదితరులు,పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులు ఉన్నారా, లేరా అన్నట్టుగా ఉంది

కమిషనర్ కూడా స్పందిచక పోవడం..
పేదలపై కక్ష నా లేక వివక్షనా...
డ్రైనేజికే ఇంత గోసనా...
స్పందించని అధికారులు..
కనీసం శానిటేరి అధికారి కూడా స్పందించని వైనం...??
డ్రైనేజి లేక అవస్థలు...
26 వ వార్డు కొత్త కౌన్సిలర్ డ్రైనేజి కట్టించండి
శ్రామిక నగర్లో పేదలు రోగాలతో బాధపడుతున్న దృశ్యం...
ఇంట్లోకి మురికి నీరు..
చర్యలు శూన్యం...
కంటికి కానరాని 26వ వార్డు శానిటరి ఇన్స్పెక్టర్..
దీనికి బాధ్యులు ఎవరు...???
ఇది 25 వా వార్డ్ లేక 26వా వర్దా
ఒక్కసారి కూడా చుసిన పాపాన పోలేదు..
పాత కమిషనర్ కు ఎన్నిసార్లు చెప్పిన ఫలితం లేదు...
కొత్త కమిషనర్ డ్రైనేజ కట్టండి...
కొత్త కౌన్సిలర్ వచ్చారు. అడిగారు. వెళ్లారు...
చేపిస్తా అన్నారు...
పంపిస్తా అన్నారు..



**జూన్ 02 నిజం న్యూస్:** ఆర్మూర్ పట్టణ కేంద్రంలోమామిడిపల్లి 26వ వార్డు శ్రామిక నగర్ ఎండింగ్ లో ఉన్నటువంటి డ్రైనేజీ పరిస్థితి గందరగోళంగా ఉంది. గత కొన్ని సంవత్సరాలుగా బాధపడతా ఉంటే కొంచెం కూడా కనికరం లేని పరిస్థితి.. ఈ డ్రైనేజీ వ్యవస్థకు సంబంధించిన అధికారులు పిర్యాదు చేసిన పట్టించుకోని పరిస్థితి దాపురించింది. అసలు ఏం జరుగుతుంది.??? అన్నది ఆలోచన చేయగలిగితే... 26వ వార్డు ఆదర్శనగర్ శ్రామిక నగర్ లో ఉన్నటువంటి కాలనీలోపేదవారు గుడిసెలు వేసుకొని గత కొన్ని సంవత్సరాలుగా సహజీవనం కొనసాగిస్తున్నటువంటి సందర్భంలో.. డ్రైనేజీ వ్యవస్థ లేక బాధపడతా ఉంటే కొంత మేరకు డ్రైనేజీని కట్టించి... మిగిలినదంతా వదిలేసి పోయినటువంటి దృశ్యాన్ని ఈ శ్రామిక నగర్లో చూడొచ్చు... ఇది ఎంత దరిద్రమంటే.?? ప్రతి అధికారులకు, ప్రతి నాయకులకు ఈ విషయం తెలిసిన! కనికరం లేని పరిస్థితి. పేదవారంటేనే చులకన..?? మిగిలిన వార్డులలో అన్ని డ్రైనేజిలు వాళ్ళ ఏరియాలలో కడుతున్నారు. వాటిని కంప్లీట్ గా పూర్తి చేస్తూ వస్తున్నారు. ప్రభుత్వం విడుదల చేసినటువంటి 8 కోట్ల చిల్లర నిధులు అన్ని వార్డుల ఖర్చు పెట్టాలని నిబంధనలు రాసి విడుదల చేసింది.. వాటిని అన్ని అనగా 36వార్డులలో డ్రైనేజి, రోడ్లు, అన్నిపనులు చేస్తుంది..ఎనిమిది మరి మా పేదవాళ్లకు డ్రైనేజీ లేదు.. కంటికి కనబడటం లేదా... కొత్త కమిషనర్ మీరైనా ఈ వింత చుడండి... 8కోట్ల చిల్లర నిధులు విడుదలైన నిధులని ఖర్చు పెడుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థలు వివిధ వార్డులలో 36 వార్డులలో కట్టాలని నిబంధనలు ఉన్నాయి. అయినా పాత 2023-24 సంవత్సర నిధులు ఏమైనాయి..?? లెక్కలే లేవు.??? కొత్తగా వచ్చిన నిధులు మాత్రమే లెక్కలు చూపించి ఆర్మూర్ ప్రజలను కాలనీవాసులను మోసం చేస్తున్నారు. సెంట్రల్ (కేంద్రం) గవర్నమెంట్ యుద్ధ ప్రాతిపాదికన ఇచ్చిన నిధులేమైనాయి..?? రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు ఇమెయినాయి... లెక్కలు చెప్పారా?? 2023-24-25-26లో రోడ్లకి, డ్రైనేజి లకు ఇచ్చినటువంటినిధుల లెక్కలు కోట్ల రూపాయలు ఎక్కడికి పోతాయి...?? పోయాయి.???. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నటువంటి చివరి మూమెంట్లో రోడ్లకు విడుదలైన అన్ని రోడ్లకు, డ్రైనేజీ వ్యవస్థకు విడుదలైన నిధులు ఏమైనవి..??? మున్సిపల్ అధికారులు ఆ లెక్కలన్నీ తుంగలో తొక్కి కొత్తగా వచ్చిన ఎనిమిది కోట్లు మాత్రం అన్ని ఖర్చయినయి అంటూ లెక్కలు వేసి ఉన్నారు.. కాబట్టి వీటిపై వెంటనే కలెక్టర్ సిబిఐ విచారణ, జరిపించాలని ప్రజలు కోరుతున్నారు. అయితే మా 26వ వార్డు ఏదైతే శ్రామిక నగర్ అని ఉన్నదో అక్కడ మాత్రం డ్రైనేజీ లేక ఇండల్లోకి నీళ్లు వస్తున్నాయి. దోమలతో, ఈగలతో మా బతుకులు ఇంతే అని కొనసాగిస్తున్నారు. గతంలో మొన్నటికి మొన్న డ్రైనేజీ వ్యవస్థ లేకపోతే మున్సిపల్ కమిషనర్ రాజుకు గతంలో విన్నవించుకున్నటువంటి సందర్భంలో కూడా కనికరం చూపెట్టని కటిక అధికారులు దాపురించారు. ఎంత దుర్మార్గమైన పరిస్థితి... అంటే సబ్ కలెక్టర్ మీరైనా దయ చూపించండి! అంటూ గతంలో ఇచ్చిన మీడియా పేపర్లను మీరు చూసి ఉన్నారు. అయినా దీనిమీద చర్యలు లేవు. మున్సిపల్ కమిషనర్ రాజు అవినీతి చేపగా ఆర్మూర్ ని వదిలి వెళ్ళినారు. ఇప్పుడు నూతన కమిషనర్ వచ్చి ఉన్నారు. మరి ఇప్పటికైనా నూతన కమిషనర్, అధికారులు స్పందించాలని కాలనీవాసులు కోరుతున్నారు . ఆర్మూర్ 26వ వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ అయితే ఇటు వచ్చి శుభ్రత చేపించిన పాపాన పోలేదు.. ఎన్నిసార్లు చెప్పినా వినిపించుకొని సానిటరీ ఇన్స్పెక్టర్.. కాబట్టి ఇప్పటికైనా అధికారులు స్పందించి 26వ వార్డు శ్రామిక నగర్ లో ఉన్నటువంటి డ్రైనేజీ వ్యవస్థను వెంటనే కట్టించాలని ప్రజలు కోరుతున్నారు....

## మెండోరా పోలీస్ స్టేషన్లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మెండోరా, **జూన్ 02 నిజం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మెండోరా పోలీస్ స్టేషన్లో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై జాదవ్ సుహాసిని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు సిబ్బందికి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాలను స్మరించుకుంటూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీసులు కృషి చేయాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మెండోరాలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మెండోరా, **జూన్ 02 నిజం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మెండోరా మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్ర ఆవిర్భావ ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వేణుగోపాల చారి, కార్యాలయ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# స్థానికంపై గుబులు.. చేతులెత్తేసిన సర్కార్



రేవంత్ సర్కారుకు స్థానిక సంస్థల ఎన్నికల భయం పట్టుకున్నది. క్షేత్రస్థాయిలో ఆ పార్టీ పరిస్థితి దృష్ట్యా స్థానికంగా భంగపాటు తప్పదని తేలిపోవడంతో రేవంత్ ప్రభుత్వం కుడితిలో పడ్డ ఎలుకలా గిలగిలా కొట్టుకుంటున్నది. అందుకే, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన గడువు ముగిసినా కదలలేకపోతున్నది. దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్న అధిష్ఠానాన్ని చూసి కాంగ్రెస్ కార్యకర్తలకు ఎన్నికల గుబులు పట్టుకున్నది. 2024 జనవరి 31తో గ్రామాల్లో సర్పంచ్‌ల పదవీకాలం ముగిసింది. అప్పటికే రాష్ట్రంలో రేవంత్ సర్కార్ కొలువుదీరి ఉన్నది. అయితే, గత స్థానిక ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు, సానుభూతిపరులే సర్పంచ్‌లుగా, ఎంపీటీసీలుగా, జెడ్పీటీసీలుగా, ఎంపీపీలుగా ఎన్నికయ్యారు. రాష్ట్రంలోని అన్ని జడ్పీలపై గులాబీ జెండా ఎగిరింది. ఈ నేపథ్యంలో తాజా మాజీ సర్పంచ్‌లను ఇంచార్జిలుగా నియమించేందుకు రేవంత్ ప్రభుత్వం విముఖత చూపింది. గ్రామ కార్యదర్శులకు ఇంచార్జిలుగా బాధ్యతలు అప్పగించింది. అప్పటినుంచి రాష్ట్రంలోని 12 వేల గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ కుర్చీలు బూజుపట్టిపోయాయి. గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్‌కు, ట్రాక్టర్ డీజిల్ ఖర్చులకు కూడా చిల్లి గవ్వ లేని దుస్థితి. దీంతో ఆరుగురు తాజా మాజీ సర్పంచ్‌లు హైకోర్టు మెట్లెక్కారు. ఈ నేపథ్యంలో 2025 సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిచేయాలని జస్టిస్ టి.రమాదేవి నేతృత్వంలోని ధర్మాసనం 2025 జూన్ 25వ తేదీన రాష్ట్ర ప్రభుత్వానికి, ఎన్నికల సంఘానికి ఆదేశాలు ఇచ్చింది. ఆ తీర్పులో భాగంగా వార్డులు, మహిళలు సహా ఇతరవర్గాల రిజర్వేషన్లు ఖరారు చేయాలని ఆదేశించింది. అందుకు 30 రోజుల గడువు ఇచ్చింది. ఆ గడువు 2025 జూలై 25తో ముగిసింది. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికల దిశగా ఒక్క అడుగు ముందుకు వేయలేదు. అందుకు ప్రధాన కారణం స్థానిక ఎన్నికలకు వెళ్తే ఓడిపోతామనే భయమే.

గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుచుకున్న సీట్లలో అత్యధికం గ్రామీణ ప్రాంతాల్లోనే. మార్పు పేరిట చేసిన మాయ, వారంటీ లేని ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇవ్వడంతో పల్లె ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మారు. కానీ, నమ్మినవాళ్లను తెగనమ్మే కాంగ్రెస్ అధికార పీఠం ఎక్కిన వెంటనే తన బుద్ధిని బయట పెట్టింది. గద్దెనెక్కించిన గ్రామీణులను వంచించింది. కాళేశ్వరాన్ని పండబెట్టి, పంటలను ఎండబెట్టింది. రెండు సీజన్ల రైతు భరోసాను ఎగ్గొట్టింది. రైతు కూలీలు, కౌలు రైతులకు భరోసా లేకుండాపోయింది. వడ్లకు బోనస్ వెక్కిరిస్తున్నది. తెలంగాణ ఆడబిడ్డలకు ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదు. నెలనెలా ఇస్తామన్న రూ.2,500 ఆర్థిక సాయం అటకెక్కింది. తులం బంగారం కాదు కదా, లక్ష కూడా ఇవ్వడం లేదు. పింఛన్లు పెంచలేదు. 2 లక్షల ఉద్యోగాలు ఇవ్వకుండా, రాజీవ్ యువ వికాసం పేరిట యువతను మరోసారి వంచించారు. నిరుద్యోగ భృతి ఇవ్వలేదు. ఇందిరమ్మ ఇండ్ల పేర కమీషన్ల దందా నడుస్తున్నది. ఇలా పల్లె ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నో హామీలలో ఒకటీ అరా తప్ప, అమలుకాలేదు. దాంతో అధికారం చేపట్టిన ఆరు నెలల్లోపే రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై పల్లె ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులను రైతులు, ప్రజలు ఎక్కడికక్కడ నిలదీస్తున్నారు. వాస్తవానికి, అధికార పార్టీ తరపున స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు ఆశావహుల తాకిడి తీవ్రంగా ఉంటుంది. కానీ, కాంగ్రెస్ పరిస్థితి వేరు. మూడు రంగుల జెండా పట్టుకొని ప్రజల్లోకి వెళ్లేందుకు ఆ పార్టీ కార్యకర్తలే జంకుతున్నారు. అందుకు ప్రభుత్వంపై వ్యతిరేకత ప్రధాన కారణం. స్థానిక ఎన్నికలకు వెళ్లే ధైర్యం లేక కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కూడా సాకుగా చూపుతున్నది. వాస్తవానికి బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్న ఉద్దేశం కాంగ్రెస్‌కు లేనే లేదు. అందుకే, ప్రామాణికత లేని సర్వేను తప్పుల తడకగా నిర్వహించింది. పారదర్శకత లేని సర్వే, చట్టబద్ధత లేని కమిషన్, న్యాయస్థానాల ముందు నిలవని ఆర్డినెన్స్‌ల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 21, 19 (1), (ఏ)లను ఉల్లంఘించింది. ఎస్ఈఈఈపీసీ సర్వే, బూసాని వెంకటేశ్వరరావు కమిషన్ నివేదికలను ఇప్పటివరకు అసెంబ్లీలో టేబుల్ చేయలేదు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని ఎక్స్‌పర్ట్ వర్కింగ్ గ్రూప్ నివేదికను బహిరంగపరచలేదు. స్థానిక సంస్థలు, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే రెండు వేర్వేరు బిల్లులను 2025, మార్చి 25న తెలంగాణ అసెంబ్లీ ఆమోదించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్ ద్వారా ఆ బిల్లులను రాష్ట్రపతికి పంపించింది.

పలు విషయాల్లో స్పష్టత కోసం ఆ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్రపతి తిరిగి పంపించినట్టు తెలుస్తున్నది. అదే నిజమైతే, ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు అధికారికంగా ప్రకటన ఇవ్వలేదు? రాష్ట్రపతి ఏ విషయాలపై స్పష్టత కోరారు? వాటిని ప్రభుత్వం ఎప్పుడు పొందుపరుస్తుంది? సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో, అదేరోజు హడావుడిగా లీగల్ ఒపీనియన్ తీసుకోకుండా ప్రభుత్వం ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చింది. ఇదివరకే అసెంబ్లీ ఆమోదించిన అసలైన బిల్లులు రాష్ట్రపతి వద్ద ఉండగానే, అదే అంశంపై ఆర్డినెన్స్ తీసుకురావడం అంటే ఆర్టికల్ 213(1) (ఏ)ను ఉల్లంఘించడమే. ఈ ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించారా లేదా అనే విషయంపైనా ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదు. కామారెడ్డి డిక్లరేషన్‌లో హామీ ఇచ్చినట్టుగా సబ్ క్యాటగరైజేషన్‌ను ఈ ఆర్డినెన్స్‌లో పొందుపరచలేదు. ఇలా ఎన్నో తప్పులను చేసి బీసీ రిజర్వేషన్లు సాకుగా చూపుతూ ఎన్నికలు నిర్వహించకుండా తప్పించుకుంటున్నారు. ఒకవైపు రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బిల్లులు రాష్ట్రపతి ఆమోదం కోసం పెండింగ్‌లో ఉండగానే, హడావుడిగా ఆర్డినెన్స్ తీసుకువచ్చిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు మరో నాటకానికి తెరలేపారు. గతంలో బిల్లులను రాష్ట్రపతికి పంపించకుండానే బిల్లుల ఆమోదం కోసమని ఢిల్లీలో ధర్నా డ్రామా చేశారు. ఆ డ్రామాకు కనీసం రాహుల్ కూడా హాజరుకాలేదు.

ఇప్పుడు ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించారో, తిరస్కరించారో స్పష్టం చేయకుండా ఢిల్లీలో ఆగస్టు 5, 6, 7వ తేదీల్లో మరో డ్రామాను రక్తి కట్టించేందుకు సిద్ధమయ్యారు. ఒకవైపు ఆర్డినెన్స్ తీసుకువచ్చి, మరోవైపు బిల్లుల ఆమోదం కోసం మళ్లీ ఢిల్లీ టూర్‌కు వెళ్తామనడం విడ్డూరం. రాష్ట్రంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించకుండా, రాష్ట్రపతి, ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకువెళ్లకుండా ముఖ్యమంత్రి, మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను తీసుకువెళ్తామనడం రాజకీయ పబ్బం గడుపుకోవడానికేనని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నది. మరో మూడేండ్లు మాత్రమే రేవంత్ సర్కార్‌కు సమయం ఉన్నది. చివరి ఏడాది ఎలాగూ అసెంబ్లీ ఎన్నికల హడావుడి ఉంటుంది. మిగిలిన రెండేండ్లలో అయినా గ్రామాలను అభివృద్ధి చేసే పరిస్థితి లేదు. డీజిల్ పోసేందుకు పైసలు లేక గ్రామ కార్యదర్శులు ట్రాక్టర్లను ఉన్నతాధికారులకు అప్పగిస్తున్న దుస్థితి. ఖజానా ఖాళీ అయిందని, లంకె బిందెలు లేవని, అప్పు పుట్టడం లేదని, చెప్పులు ఎత్తుకెళ్లే దొంగలా చూస్తున్నారని చెప్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎప్పుడో చేతులెత్తేశారు. అందుకే, ప్రజల తిట్లు, శాపనార్థాలలో మునిగితేలుతూ, వ్యతిరేకతలో తడిసి ముద్దవుతూ కాంగ్రెస్ మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు స్థానిక ఎన్నికలపై పొంతన లేని ప్రకటనలు ఇస్తూ తప్పించుకొని తిరుగుతున్నారు.

## రోజూ 3 అంజీర్ పండ్లను నానబెట్టి తింటే కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఇవే..!

ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఉన్నవారు ఆరోగ్యకరమైన ఆహారాలను తినేందుకు ఆలోచిస్తుంటారు. ఎలాంటి ఆహారాలను తినాలని అన్వేషిస్తుంటారు. అయితే అలాంటి వారికి అంజీర్ ఎంతగానో మేలు చేస్తాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. అంజీర్ పండ్లు మనకు రెండు రకాలుగా మార్కెట్‌లో లభిస్తాయి. సాధారణ పండ్లతోపాటు ఇవి డ్రై ఫ్రూట్స్ రూపంలోనూ అందుబాటులో ఉంటాయి. అంజీర్ పండ్లు మనకు కేవలం సీజన్‌లోనే లభిస్తాయి. కానీ డ్రై ఫ్రూట్స్ మాత్రం ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయి. కనుక డ్రై ఫ్రూట్స్‌ను తినవచ్చని వైద్యులు చెబుతున్నారు. అంజీర్ పండ్లను తినడం వల్ల అనేక పోషకాలు లభించడంతోపాటు వ్యాధులు నయమవుతాయని చెబుతున్నారు. అయితే అంజీర్ పండ్లను నేరుగా తినలేరు. కనుక నీటిలో నానబెట్టి తినాలి. రాత్రి పూట 3 అంజీర్ పండ్లను నీటిలో నానబెట్టి వాటిని మరుసటి రోజు ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో భాగంగా తింటే ఎంతో మేలు జరుగుతుంది.

**జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..**

అంజీర్ పండ్లలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. అందువల్ల ఈ పండ్లను తింటే మలబద్ధకం అన్న మాటే ఉండదు. ఈ పండ్లు ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. అంటే ఈ పండ్లను తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీంతో మనం తినే ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీని వల్ల పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు. అంజీర్ పండ్లను తినడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అంజీర్ పండ్లలో సహజసిద్ధమైన చక్కెరలు ఉంటాయి. గ్లూకోజ్, ఫ్రక్టోజ్‌లతోపాటు పొటాషియం, మెగ్నీషియం అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను ఉదయం తింటే శరీరానికి రోజంతటికీ కావల్సిన శక్తి లభిస్తుంది. రోజంతా శక్తి స్థాయిలు అలాగే ఉంటాయి. నీరసం, అలసట తగ్గుతాయి. ఎంత పనిచేసినా అలసిపోరు. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా మారుతారు. బద్దకం పోతుంది.

**ఎముకల పటిష్టతకు..**

అంజీర్ పండ్లలో క్యాల్షియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకల సాంద్రతను పెంచి ఎముకలు పటిష్టంగా మారేలా చేస్తాయి. అంజీర్ పండ్లను నానబెట్టడం వల్ల ఈ పోషకాల శాతం మరింత పెరుగుతుంది. ఈ పండ్లను తింటే ఎముకలు



ఆరోగ్యంగా ఉంటాయి. వయస్సు మీద పడడం వల్ల వచ్చే ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. ముఖ్యంగా మెనోపాజ్ దాటిన మహిళలకు ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. వెన్నెముక సమస్యలు రాకుండా ఉంటాయి. ఈ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది కనుక వీటిని తింటే శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. బీపీ తగ్గుతుంది. హైబీపీ నియంత్రణలో ఉంటుంది. రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. రక్త నాళాలు సైతం ఆరోగ్యంగా ఉంటాయి.


**బరువు తగ్గేందుకు..**

అంజీర్ పండ్లను తినడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధికంగా బరువు ఉన్నవారు ఈ పండ్లను తింటుంటే బరువు తగ్గడం చాలా తేలికవుతుంది. అంజీర్ పండ్లు తియ్యగా ఉన్నప్పటికీ వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల షుగర్ లెవల్స్ పెరగవు. కనుక షుగర్ ఉన్నవారు సైతం ఈ పండ్లను నిర్భయంగా తినవచ్చు.

పైగా ఈ పండ్లలో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు దోహదం చేస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఈ పండ్లను తింటుంటే ఎంతగానో మేలు జరుగుతుంది. అంజీర్ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్, కెరోటినాయిడ్స్ ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో శరీరంలో అంతర్గతంగా వచ్చే వాపులు తగ్గిపోతాయి. ఫలితంగా క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. ఇలా రోజూ రాత్రి 3 అంజీర్ పండ్లను నీటిలో నానబెట్టి వాటిని మరుసటి రోజు ఉదయం తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది.

## తేనెటీగల తేనే కాదు.. విషం సైతం ఔషధమే..! రొమ్ము క్యాన్సర్‌ను ఖతం చేస్తుందట..

తేనెటీగలు రొమ్ము క్యాన్సర్ కణాలను నాశనం చేయగలవని ఒక అధ్యయనం వెల్లడించింది. తేనెటీగ విషంలో ఉండే ఒక మూలకం రొమ్ము క్యాన్సర్ కణాలను నాశనం చేయగలదని ఒక అధ్యయనంలో తేలింది. భవిష్యత్తులో ఈ విషాన్ని క్యాన్సర్ చికిత్సలో ఉపయోగించవచ్చునని పరిశోధకులు చెబుతున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే... తేనెటీగలు ప్రకృతి నుండి తేనెను సేకరిస్తాయి. ఇది ఔషధ గుణాలకు నిలయం. ఆయుర్వేదంలో తేనెను ప్రభావవంతమైన ఔషధంగా పరిగణిస్తారు. ఇది అనేక ఆరోగ్య సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. తేనెటీగల నుండి వచ్చే తేనె ప్రయోజనాలు దాదాపు మనందరికీ తెలుసు. కానీ, తేనెటీగలు కుట్టినప్పుడు స్రవించే విషం కూడా శక్తివంతమైన ఔషధంగా పనిచేస్తుందని మీకు తెలుసా.? తేనెటీగలు రొమ్ము క్యాన్సర్ కణాలను నాశనం చేయగలవని ఒక అధ్యయనం వెల్లడించింది. తేనెటీగ విషంలో ఉండే మెలిటిన్ అనే మూలకం రొమ్ము క్యాన్సర్ కణాలను నాశనం చేయగలదని ఒక అధ్యయనంలో తేలింది. భవిష్యత్తులో ఈ విషాన్ని క్యాన్సర్ చికిత్సలో ఉపయోగించవచ్చునని పరిశోధకులు చెబుతున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే ఆస్ట్రేలియాలోని హ్యారీ పెర్కిన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ నివేదిక ఇటీవలి పరిశోధన ప్రకారం, తేనెటీగ విషం రొమ్ము క్యాన్సర్ కణాలను నాశనం చేయడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. ముఖ్యంగా ఇది ట్రిపుల్-నెగటివ్ బ్రెస్ట్ క్యాన్సర్ వంటి అత్యంత ప్రాణాంతక వ్యాధి నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఈ పరిశోధన పశ్చిమ ఆస్ట్రేలియాలో జరిగింది. దీనిలో శాస్త్రవేత్తలు తేనెటీగలు, బంబుల్బీల విషాన్ని ఉపయోగించి పరిశోధనలు నిర్వహించారు. ఈ అధ్యయనం తేనెటీగ విషం రొమ్ము క్యాన్సర్ కణాలను వేగంగా నాశనం చేయగలదని, అయితే ఇది సాధారణ కణాలపై చాలా తక్కువ ప్రభావాన్ని చూపుతుందని వెల్లడించింది. ఈ పరిశోధనలో గుర్తించబడిన కీలకమైన అంశం మెలిటిన్. ఇది తేనెటీగ విషం చిన్న ద్రవం. కానీ, ఇది ప్రభావవంతమైన పెప్టైడ్. మెలిటిన్ ట్రిపుల్-నెగటివ్ రొమ్ము క్యాన్సర్, 2 రొమ్ము



క్యాన్సర్ కణాల పొరను 60 నిమిషాల్లో పూర్తిగా నాశనం చేసింది. క్యాన్సర్ కణాల పెరుగుదల, విభజనను నియంత్రించే రసాయన సంకేతాలను కూడా మెలిటిన్ అణిచివేసింది. ఈ ప్రక్రియ క్యాన్సర్ కణాల జీవశక్తిని బాగా తగ్గించింది. అయితే సాధారణ కణాలు సురక్షితంగా ఉన్నాయి. మెలిటిన్‌ను కీమోథెరపీ మందులతో కలిపి ఉపయోగించవచ్చు. మెలిటిన్ క్యాన్సర్ కణాల పొరలో రంధ్రాలను సృష్టించగలదు. కీమోథెరపీ వంటి ఇతర మందులు కణంలోకి ప్రవేశించడాన్ని సులభతరం చేస్తుంది. ఈ కలయిక మౌస్ నమూనాలలో కణితి పెరుగుదలను గణనీయంగా తగ్గించగలిగింది. ఈ కలయిక అత్యంత దూకుడుగా ఉండే రొమ్ము క్యాన్సర్ చికిత్సలో కొత్త దిశను అందించగలదని పరిశోధకులు అంటున్నారు.మెలిటిన్ ఉపయోగించే పద్ధతి, దాని మోతాదు, విషపూరితంపై మరిన్ని పరిశోధనలు జరగాలని పరిశోధకులు విశ్వసిస్తున్నారు. అయితే, సహజ వనరుల నుండి పొందిన మెలిటిన్, తేనెటీగ విషం వంటి అంశాలు క్యాన్సర్ చికిత్సలో కొత్త ఆశను రేకెత్తిస్తాయని ఈ అధ్యయనం స్పష్టం చేస్తుంది. భవిష్యత్తులో, ఈ అధ్యయనం క్యాన్సర్ చికిత్సలో కొత్త విప్లవాన్ని తీసుకురాగలదని పరిశోధకులు ఆశిస్తున్నారు..

## నల్ల మచ్చలున్న ఉల్లిపాయలు వాడుతున్నారా? జాగ్రత్త .!



నల్ల మచ్చలున్న ఉల్లిపాయలు వంటకు వాడటం, తినడం ఆరోగ్యానికి మంచిదేనా? వాటిని తింటే ఎలాంటి ప్రభావాలు ఉంటాయి? ఈ విషయంపై ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.. ఉల్లిపాయలు మన వంటగదిలో ఒక ప్రధానమైన కూరగాయ. ఇవి లేకుంటే వంట రుచి రుచి అసంపూర్ణంగా ఉంటుంది. అయితే, కొన్నిసార్లు ఉల్లిపాయలపై నల్ల మచ్చలు లేదా బూజు (ఫంగస్) కనిపిస్తుంటాయి. అలాంటి ఉల్లిపాయలు తినడం మీ ఆరోగ్యానికి హానికరం కావచ్చు అనే విషయం మీకు తెలుసా? అలాంటి ఉల్లిపాయలను వాడటం ఆరోగ్యానికి చాలా ప్రమాదకరమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే, నల్ల మచ్చలు ఉన్న ఉల్లిపాయలు ఎందుకు వాడకూడదు? వాడితే ఏలాంటి ప్రభావాలు ఉంటాయి? అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం..

**చెడు ప్రభావం**

నల్ల మచ్చలు లేదా బూజు ఉన్న ఉల్లిపాయలను ఎప్పుడూ ఉపయోగించకూడదని నిపుణులు చెబుతున్నారు. దానిలో మైకోటాక్సిన్ అనే విషపదార్థాలు కలిగిన ఒక రకమైన టాక్సిన్ ఏర్పడుతుందని, ఇది శరీరంపై చెడు ప్రభావాన్ని చూపుతుందని హెచ్చరిస్తున్నారు. అలాంటి ఉల్లిపాయలు తినడం వల్ల ఫుడ్ అలెర్జీ, వాంతులు , విరేచనాలు, కడుపు నొప్పి వంటి సమస్యలు వస్తాయని చెబుతున్నారు. అంతేకాకుండా, క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులకు కూడా ఇది దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. అందువల్ల, అలాంటి ఉల్లిపాయలను కడిగి లేదా కట్ చేసి వాడటానికి బదులుగా, వాటిని నేరుగా పారవేయడమే మంచిదని సూచిస్తున్నారు.

**తాజా ఉల్లిపాయలను వాడండి**

ఎప్పుడూ తాజా, శుభ్రమైన ఉల్లిపాయలను ఉపయోగించాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. తాజా ఉల్లిపాయలు తినడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. వీటిలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి, గుండె ఆరోగ్యాన్ని కాపాడడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి, కొన్ని రకాల క్యాన్సర్లను నివారించడానికి సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు.

**నల్ల మచ్చలను ఎలా నివారించాలి?**

ఉల్లిపాయలపై నల్ల మచ్చలు లేదా ఫంగస్ రాకుండా నిరోధించడానికి వాటిని సరిగ్గా నిల్వ చేయడం చాలా ముఖ్యం . చాలా మంది ఉల్లిపాయలను పదే పదే కొనకుండా ఉండటానికి ఒకేసారి చాలా కొంటారు. దీనివల్ల నిల్వ చేసేటప్పుడు మచ్చలు, ఫంగస్ అభివృద్ధి చెందుతాయి. ఉల్లిపాయలను చల్లని ప్రదేశాలలో, ఫ్రిజ్‌లో లేదా తేమతో కూడిన ప్రదేశాలలో అస్సలు ఉంచవద్దు. వర్షాకాలంలో ఉల్లిపాయలలో ఫంగస్ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. కాబట్టి, ఈ సీజన్‌లో మీ వినియోగానికి అనుగుణంగా ఉల్లిపాయలను కొనండి. తద్వారా అవి తాజాగా ఉంటాయి. మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి .

## మొక్కజొన్న కంకులు ఉడికించినవా.. కాల్చినవి తినాలా..



మొక్కజొన్నల కాలం వచ్చేసింది. వీటిలో పోషకాలు తెలియచేయండి. నిప్పులపై కాల్చినవి తింటే మంచిదా, ఉడికించినవా? ఈ పోషకాల్లో ఏమైనా తేడాలుంటాయా? వందగ్రాముల ఉడికించిన మొక్కజొన్న గింజల్లో దాదాపు వంద క్యాలరీలు ఉంటాయి. అన్ని రకాల ముడి ధాన్యాల్లానే మొక్కజొన్నలో కూడా పిండి పదార్థాలు అధికం. ఈ పిండిపదార్థాల్లో భాగంగానే కొంత చక్కెర కూడా మొక్కజొన్న గింజల్లో ఉంటుంది. అంతేకాదు మొక్కజొన్న గింజల్లో కొంతవరకు పీచుపదార్థం కూడా ఉంటుంది. మొక్క జొన్న పేలాల్లో కూడా పీచుపదార్థం ఉంటుంది. బీ3, బీ5, బీ6, బీ9 మొదలైన విటమిన్లు, పొటాషియం, మెగ్నీషియం, మాంగనీస్, జింక్ లాంటి ఖనిజాలు మొక్కజొన్న గింజలో, పేలాల్లోనూ లభిస్తాయి. అధిక పిండి పదార్థాలు ఉండడం వలన మధుమేహం ఉన్నవారు వివిధ రకాల ధాన్యాలతో పాటు మొక్కజొన్నను పరిమిత మోతాదులోనే తీసుకోవాలి. మొక్కజొన్నలో ఉండే ల్యూటిన్, జియాగ్జాన్థిన్ అనే యాంటీఆక్సిడెంట్స్ కంటి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మొక్కజొన్న కంకులను తక్కువ నీటిలో ఆవిరిపై ఉడికిస్తే వాటిలోని పోషకాలకు ఎక్కువ నష్టం కలగకుండా చూసుకోవచ్చు. ఒకవేళ బొగ్గులపై లేదా మంటలో నేరుగా కాల్చి నట్టయితే ఎక్కువ కాలినా లేదంటే కొద్దిగా మాడినా ఆ గింజలను పక్కకు తీసేసి మిగిలినవి తినడం మంచిది. మాడిన గింజల్లో క్యాన్సర్ కారక పదార్థాలు ఉండే అవకాశం ఎక్కువ.

## మీ ఇంటిని ఎప్పుడూ ఫ్రెష్ గా ఉంచాలంటే.. ఈ టిప్స్ ట్రై చేయండి..!



వంటగదిలో చెత్త డబ్బా శుభ్రంగా లేకపోతే దుర్వాసన ఇంటి నిండా వ్యాపిస్తుంది. ముఖ్యంగా తడి చెత్త వల్ల వచ్చే వాసన చాలా ఇబ్బంది పెడుతుంది. కానీ భయపడాల్సిన పని లేదు. ఇంట్లోనే సులువుగా దొరికే కొన్ని చిట్కాలతో ఈ సమస్యను తగ్గించుకోవచ్చు. ఈ చిట్కాలు మీ వంటగదిని శుభ్రంగా, సువాసనతో ఉంచడానికి సహాయపడతాయి. వంటగదిలో చెత్త డబ్బా శుభ్రంగా లేకపోతే.. దాని వాసన ఇల్లంతా పాకే ప్రమాదం ఉంది. ముఖ్యంగా తడి చెత్త, కూరగాయల తొక్కలు, టీ పొడి లాంటివి ఎక్కువసేపు ఉండిపోతే భయంకరమైన దుర్వాసన వస్తుంది. అందువల్ల వంటగదిలో శుభ్రతను కాపాడుకోవడం చాలా అవసరం.

**చెత్తను రోజూ తీసేయండి**

తడి చెత్తను ఒకరోజు కంటే ఎక్కువ చెత్త డబ్బాలో ఉంచితే అది పాడై, దుర్వాసన రావడం మొదలవుతుంది. కాబట్టి ప్రతిరోజూ ఒకసారి చెత్తను తీసేయడం అలవాటు చేసుకోవాలి. అలాగే చెత్త డబ్బా మూత తెరిచి ఉంచితే వాసన వ్యాపిస్తుంది. కాబట్టి మూతను ఎప్పుడూ మూసి ఉంచడం మంచిది.

**వారానికోసారి మస్ట్**

చెత్తను తీసేయడం మాత్రమే సరిపోదు. చెత్త డబ్బాను కూడా వారానికి కనీసం ఒకసారి శుభ్రంగా కడగాలి. గోరువెచ్చటి నీటిలో కొద్దిగా వెనిగర్, డిష్ వాష్ లిక్విడ్ కలిపి ఆ నీటితో చెత్త డబ్బా పూర్తిగా కడగండి. ఇలా చేయడం వల్ల దుర్వాసన పోతుంది.

**పేపర్ తో తేమకు చెక్**

చెత్త డబ్బాలో తడి పదార్థాల తేమను పీల్చుకోవడానికి.. డబ్బా అడుగున పాత వార్తాపత్రిక లేదా బ్రౌన్ షీట్ కాగితాన్ని పరచండి. దీని పైన పాలిథిన్ కవర్ వేసి ఆ తర్వాత చెత్తను వేయండి. ఇది చెత్తలోని తేమను లాక్కొని.. నెమ్మదిగా ఆరిపోయేలా చేస్తుంది.

**బేకింగ్ సోడాతో దుర్వాసనకు చెక్**

ప్రతిసారి చెత్త వేసే ముందు చెత్త డబ్బా అడుగున 1 నుంచి 2 స్పూన్ల బేకింగ్ సోడాను చల్లండి. ఇది తేమను గ్రహించి.. దుర్వాసన రాకుండా ఆపుతుంది. సులభంగా దొరికే ఇది.. వంటగదిలో మంచి వాసన ఉండేలా చేస్తుంది.